# BBC LEARNING ENGLISH

## How do I…

## How do I talk about my abilities?

*This is not a word-for-word transcript*

**సౌమ్య**

హాయ్! 'How do I…' కార్యక్రమానికి స్వాగతం. నేను సౌమ్య. ఇదిగో నాతో పాటూ Sam కూడా ఉన్నారు.

**Sam**

Hello! Welcome!

**సౌమ్య**

ఇవాళ మనకున్న సామర్థ్యాల గురించి ఇంగ్లీష్‌లో ఎలా చెప్పాలో తెలుసుకుందాం. ముందుగా ఒక సంభాషణ విందాం. మీరు ఫుట్బాల్ బాగా ఆడతారా? అనే ప్రశ్నకు ఎవరు ఎలా జవాబిచ్చారో చూద్దాం. మీకు పూర్తిగా అర్థం కాకపోయినా కంగారుపడకండి. నేను మీకు సహాయం చేస్తాను. ప్రస్తుతానికి జవాబులు విందాం. వీరిలో ఎవరు మంచి ఫుట్బాల్ ప్లేయర్?

1. *I play football quite well, yeah.*
2. *I'm pretty good, but my sister's better. She's very good at football!*
3. *I'm really bad at football, to be honest.*
4. *I play football very badly.*

**Sam**

Who was the best at football, did you hear it?

**సౌమ్య**

రెండో వ్యక్తి వాళ్ల చెల్లి మంచి ప్లేయర్. So, Sam, how did we know that she was the best?

**Sam**

Let's listen again to two of the people.


© British Broadcasting Corporation 2018

**సౌమ్య**

Ok! వీళ్లు 'good' - మంచి, 'bad' - చెడు లేదా పనికిమాలిన అనే పదాలు వాడారు ఈసారి వినేటప్పుడు 'good', 'bad' లకు ముందు ఏ క్రియాపదాలొస్తున్నాయో గమనించండి.

*I'm pretty good...*

*She's very good at football!*

*I'm really bad at football...*

**సౌమ్య**

విన్నారా? 'Good', 'bad' అనేవి విశేషణాలు. కాబట్టి సాధారణంగా వాటికి ముందు 'be' form వస్తుంది.

**Sam**

Yes, they said 'she is' and 'I am'. But we naturally say 'she's' and 'I'm' when speaking. Now listen again – what little word do you hear *before* 'football'?

*She's very good at football!*
*I'm really bad at football...*

**సౌమ్య**

ఒక చిన్న పదం 'at' వాడుక గమనించారా? 'good' అయినా 'bad' అయినా సరే 'at' అని వాడి ఆ నామవచాకం చెప్పాలి.

**Sam**

Quick practice! Repeat after me:

'She's very good at football!'

'I'm really bad at football.'

Shall we listen to the two other people?

**సౌమ్య**

Yes! . మిగిలిన ఇద్దరూ 'good', 'bad'అని వాడలేదు. ఇంకేమన్నారో చూద్దాం.

*I play football quite well, yeah.*

*I play football very badly.*


© British Broadcasting Corporation 2018

**సౌమ్య**

వీళ్లిద్దరూ 'play' అని present simple - సాధారణ వర్తమాన కాలంలోనే క్రియను వాడారు. ఇలాగే 'cook' 'dance', 'speak English' అని ఏ క్రియనైనా వాడొచ్చు. తరువాత, ఆటలో సామర్థ్యం గురించి చెప్పడానికి ఒక క్రియావిశేషణాన్ని వాడితే సరిపోతుంది. మళ్లీ ఒకసారి విందాం.

*I play football quite well, yeah.*

*I play football very badly.*

**సౌమ్య**

విన్నారా? ఇక్కడ వాడిన క్రియావిశేషణాలు 'well' - బాగా, 'badly' – చెత్తగా. 'Very' అని కూడా వాడారు. ఇక్కడ 'very' అన్నా 'really' అన్నా ఒకటే...నిజంగా అని అర్థం. 'Quite' అని కూడా వాడారు. అంటే బాగానే అని అర్థం. ఇక్కడ 'quite' అంటే 'pretty' అని కూడా...చక్కగా, నొంపుగా, సొగసుగా అని అర్థం.

**Sam**

Let's practise the pronunciation. Repeat after me:

'I play football quite well.'

'I play football very badly.'

Which is absolutely true! I'm terrible at football.

**సౌమ్య**

ఇప్పటివరకూ నేర్చుకున్న విషయాల మీద ఒక చిన్న పరీక్ష పెట్టనా? సరే, మీకు మరీ బాగా వచ్చినది కాదు గానీ బాగానే వచ్చిన ఒక విషయం గురించి ఇంగ్లిష్‌లో చెప్పండి. Sam కూడా తనకు బాగానే వచ్చిన విద్య గురించి ఒక వాక్యం చెబుతుంది. మీరు కూడా అలాగే చెప్పారో లేదో చెక్ చేసుకోండి.

**Sam**

I'm quite good at cooking.

**సౌమ్య**

Great! 'I'm pretty good at...' అని కూడా చెప్పొచ్చు. ఈసారి, మీకు అస్సలు రాని విద్య గురించి చెప్పండి. తరువాత Sam కూడా చెబుతారు.


© British Broadcasting Corporation 2018

Sam
I'm very bad at dancing!

**సౌమ్య**

ఇప్పుడు మీకు చాలా బాగా వచ్చినదాని గురించి చెప్పండి.

**Sam**
I speak English well.

**సౌమ్య**

Yes, Sam, you are quite good at English.

**Sam**
Thank you!

**సౌమ్య**

Join us next week for another episode of 'How do I…' so you too can be 'very good at English! Bye!

**Sam**
Yes, so you'll be excellent at English! Bye, everyone!


© British Broadcasting Corporation 2018